శ్రీనివాసా.. శ్రీవేంకటేశా

అందరి నోటా గోవింద నామస్మరణే.. స్వామి దివ్య దర్శనం పరమ పావనమే.. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి శనివారం అశేష భక్తజనం వచ్చారు. తెల్లవారు జాము నుంచే రద్దీ నెలకొంది. ఏడు శనివారాల స్వామివారి దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలంగా భక్తులు విశ్వసిస్తూ, ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఒక్కరోజు ఆలయానికి రూ.76.26 లక్షల ఆదాయం వచ్చింది. భక్తుల ఏర్పాట్లను ఆలయ ఈఓ నల్లం సూర్యచక్రధరరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కమిటీ సభ్యులు తదితరులు పర్యవేక్షించారు.

–ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

మాడ వీధుల్లో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

వెలుగులీనుతున్న స్వామివారి ఆలయం

ప్రాణాలతో జలగాటం

- సరదాగా ఈతకెళ్లిన నలుగురు స్నేహితులు
- ఒకరు మృతి, ఇద్దరు గల్లంతు
- ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక వద్ద ఘటన
- మృతులంతా రాజమహేంద్రవరం వాసులు

ధవళేశ్వరం బ్యారేజీ దిగువన ఇసుక తిన్నెలు

పిచ్చుకలంక వద్ద గోదావరిలో గాలింపు చర్యలను పరిశీలిస్తున్న పోలీసులు

సాక్షి, అమలాపురం/ ఆత్రేయపురం: ఉరకలేసే గోదావరి అప్పుడప్పుడూ యువత ఉసురు తీస్తోంది. జల క్రీడ వారిని మృత్యుఒడిలోకి లాగేస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక శివారు గోదావరిలో శనివారం మధ్యాహ్నం ఒకరు మృతి చెందడం, ఇద్దరు యువకులు గల్లంతు కావడం తీవ్ర విషాదాన్ని నింపింది. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద స్నానాలకు దిగగా ఈ ఘటన జరిగింది. ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామ శివారు పిచ్చుకలంకలో గోదావరి నదిలోకి రాజమహేంద్రవరానికి చెందిన నలుగురు స్నేహితులు శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్నానాలకు దిగారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం గోరక్షణపేట, తుమ్మలావ ప్రాంతాలకు చెందిన మహ్మద్ అర్ఫాద్, షేక్ బిలాల్ (29), షేక్ సుల్తాన్ మహ్మద్ గల్లంతయ్యారు. ఇందులో షేక్ బిలాల్ మృతదేహం లభ్యమైంది. గల్లంతైన వారు వరుసకు అన్నదమ్ములు కావడం గమనార్హం. నలుగురు స్నేహితుల్లో ముసలి మణికంఠ ప్రాణాలతో బయటపడ్డాడు.

ఈత కోసం వెళ్లి..

ధవళేశ్వరం – బొబ్బర్లంక మధ్య ఉండే పిచ్చుకలంక వద్ద గోదావరి నదిలో ఈత కొట్టేందుకు వారంతా దిగారు. బ్యారేజీ గేట్ల దిగువన ఉన్న ఆనకట్టును దాటుకుని ఇసుక తిన్నెలు మొదలయ్యే ప్రాంతంలో వరకూ వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇక్కడ నది లోతు పది నుంచి ఇరవై అడుగులు (మడుగులా) ఉంటోంది. నీటి ప్రవాహం కూడా అధికం. ఇది తెలియని యువకులు ఈత కొడుతూ కొట్టుకుపోయారని స్థానికులు చెబుతున్నారు. గల్లంతైన వారి కోసం ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము ఆధ్వర్యంలో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. స్నానానికి వెళ్లిన యువకుడు ముసలి మణికంఠ సురక్షితంగా బయటపడ్డాడు. కాగా రాత్రి కావడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు.

ఏటా విషాద ఘటనలే..

ఏటా వేసవి వచ్చిందంటే గోదావరి చెంతన విషాద ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి వైనతేయ, వశిష్ఠ, గౌతమీ నదీపాయల వెంబడి పలుచోట్ల లంకలు, గోదావరి ఏటిగట్టు దిగువన స్నానాలకు దిగడం పరిపాటి. ఇటువంటి చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది మే 27న ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ శివారు సలాదివారిపాలెంలో స్నానాలకు వెళ్లి ఎనిమిది మంది యువకులు మృత్యువాత పడ్డారు. పెళ్లి వేడుకకు వచ్చిన 20 ఏళ్ల వయస్సు లేనివారు గోదావరిలో మృత్యువాత పడడం తీవ్ర విషాదాన్ని నింపింది. దీనితో పాటు పి.గన్నవరం అక్విడెక్టు, ముంగండ, రాజోలు, మలికిపురం, ఊడిమూడిలంక, గంటి పెదపూడి, కోటిపల్లి, శేరులంక, మురమళ్ల వంటి ప్రాంతాల్లో గోదావరి స్నానాలు చేసేవారి సంఖ్య అధికంగా ఉంటోంది. ప్రమాదాలు జరిగినప్పుడు రెండు, మూడు రోజులు హడావుడి చేసే రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారులు తరువాత గాలికి వదిలేస్తున్నారు.

పర్యాటకుల తాకిడి అధికం

ధవళేశ్వరం బ్యారేజ్ నాలుగు ఆర్ములో వేసవి సమయంలో పెద్ద ఎత్తున స్నానాలకు వస్తుంటారు. అధికంగా ధవళేశ్వరం, బొబ్బర్లంక ఆర్ముల వద్ద పర్యాటకుల తాకిడి ఉంటుంది. కొత్త, పాత బ్యారేజ్ మధ్య ఉండే ప్రాంతం స్నానాలకు అనువుగా ఉంటోంది. ఇది మండుటెండల నుంచి ఉపశమనం కలిగించేది కావడంతో కోనసీమ, రాజమహేంద్రవరం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. యువకులు, పెద్దలతో పాటు మహిళలు వస్తుంటారు. అయితే ఇక్కడ కనీస రక్షణ చర్యలు లేవు. హెచ్చరిక బోర్డులకే పరిమితం కావడంతో ఏటా ప్రమాదాలు తప్పడం లేదు.

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం జాంపేట ప్రాంతానికి చెందిన షేక్ బిలాల్ తండ్రి ఇబ్రహీం మటన్ షాపు నిర్వహిస్తున్నారు. బిలాల్ ఇటీవల కాలంలో బిర్యాని సెంటర్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఐదేళ్ల క్రితం వివాహమైన బిలాల్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. బిర్యాని సెంటర్ ద్వారా జీవనం సాగిస్తున్న బిలాల్ మృత్యువాత పడడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలముకున్నాయి. ఎప్పుడూ సరదాగా ఉండే అతను గోదావరి స్నానానికి వెళ్లి మృత్యువాత పడడం అందరినీ విషాదంలో ముంచేసింది.

షేక్ బిలాల్ (ఫైల్)

పూడిపల్లి వద్ద పెద్దపులి మకాం

దేవీపట్నం: రెండు నెలల పైనుంచే అటవీ శాఖ అధికారులను పెద్దపుల్లి ముప్పుతిప్పలు పెడుతోంది. ఈ పులి నాలుగు రోజుల క్రితం మైదాన ప్రాంతానికి మరలినట్టే మరలి తిరిగి ఏజెన్సీ ప్రాంతానికి చేరింది. బుధవారం రామదుర్గం కొండను దాటుకుని సమీపంలోని సీతానగరం మండలం పెదకొండే పూడి వైపు వెళ్లిన పెద్ద పులి శుక్రవారం రాత్రికి తిరిగి దేవీపట్నం మండలం చేరుకుంది. రామదుర్గం కొండను దాటుకుని తిరిగి నాగళ్లపల్లి, పూడిపల్లి మధ్యన ఉన్న పంట పొలాల్లో మకాం వేసింది. నాలుగు రోజుల క్రితం పూడిపల్లి ప్రాంతంలోనే ఒక పశువును వేటాడి చంపి తిన్న తర్వాత మైదాన ప్రాంతానికి వెళ్లినప్పటికీ ఆ ప్రాంతంలో ఎటువంటి ఆహారం లభించకపోవడంతో తిరిగి పూడిపల్లి ప్రాంతానికే చేరిందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో నీరు, ఆహారం సమృద్ధిగా దొరకడంతో పులి ఈ ప్రాంతాన్ని ఆవాసంగా చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక్కడికి సమీపంలో గొందూరులోని గండి పోశమ్మ అమ్మవారి దేవాలయానికి వచ్చే భక్తులు గోదావరి వైపునకు గాని, లోపలి ప్రాంతాలకు వెళ్లరాదని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా పులిని బంధించేందుకు అటవీ అధికారులు ప్రత్యేక రెస్క్యూ టీం సభ్యులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.

కాకినాడ జోయాలుక్కాస్‌లో డైమండ్ జ్యూయలరీ షోను ప్రారంభిస్తున్న రీజనల్ మేనేజర్ రాజేష్ ఓఎస్ తదితరులు

క్లుప్తంగా

ఉరేసుకుని కార్మికుడి ఆత్మహత్య

చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న షిఫ్‌రూప్

సామర్లకోట: ఒడిశా రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు పెద్దాపురం శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఆ రోడ్డులో వెళుతున్న ప్రయాణికులు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై వి.మౌనిక తన సిబ్బందితో సంఘటనా ప్రదేశానికి చేరుకుని మృతుడి వివరాలు సేకరించారు. మృతుడు షిఫ్‌రూప్ (50) ఒడిశా నుంచి వచ్చి పెద్దాపురం రోడ్డులో వాలుతిమ్మాపురంలోని ఓ రైస్‌మిల్లులో కూలిగా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై మౌనిక తెలిపారు. కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్ దుర్మరణం

జగ్గంపేట: స్థానికంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. జగ్గంపేటకు చెందిన రాయి చక్రవర్తి (35) డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. శనివారం ఉదయం జగ్గంపేట శివారులో ఉన్న లారీ యూనియన్ ఆఫీస్‌కు వెళ్లి తిరిగి వెనుక నుంచి లారీ ఢీకొంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	20,000 – 22,500
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	25,000
గటగట (వెయ్యి)	22,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	24,000
గటగట (వెయ్యి)	21,000
నీటికాయ	
పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	13,000 – 14,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	13,000 – 14,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	5,000
కిలో	350

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రాజానగరం: కానవరంలో జరిగిన చోరీ కేసుకు సంబంధించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఇన్‌చార్జ్ డీఎస్పీ బి.రామకృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కానవరం గ్రామంలో కోరాడ శివలక్ష్మి ఇరవై ఏళ్లుగా తన కుమార్తెతో కలసి ఉంటుంది. అదే గ్రామంలోని జీడిపప్పు ఫ్యాక్టరీలోకి ఆమె కూలికి వెళ్తుండగా, కుమార్తె రాజమహేంద్రవరంలోని ఓ నగల దుకాణంలో ఉద్యోగం చేస్తుంది. ఈ క్రమంలో గత నెల 25న ఉదయం ఇంటికి తాళం వేసి, ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు. రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చిన శివలక్ష్మి తాళం వేసిన తలుపులు తీసి ఉండటాన్ని గమనించి కంగారుగా లోనికి వెళ్లి చూస్తే బీరువా కూడా తెరిచి ఉంది. అందులోని 82.5 గ్రాముల బంగారు నగలు, 45 తులాల వెండి వస్తువులు కనిపించలేదు. ఈ మేరకు ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సై నారాయణమ్మ దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ సేకరించిన వేలిముద్రల ఆధారంగా చోరీకి పాల్పడిన ముద్దాయి జామ వీరగణేష్‌ని కాకినాడలో అరెస్టు చేశారు. అతడి నుంచి దొంగిలించిన నగల్లో 75.8 గ్రాముల బంగారం, 253.80 గ్రాముల వెండి వస్తువులను స్వాధీన పర్చుకున్నారని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో ఎస్సైలు నారాయణమ్మ, జీవీవీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలియజేస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ రామకృష్ణ

అత్యాచార ఘటనపై కేసు నమోదు

రంగంపేట: మండలంలోని పాత కోటపాడు గ్రామంలో ఓ బాలికపై అత్యాచారం జరిగినట్టు కేసు నమోదు చేశామని ఎస్సై శివప్రసాద్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పాత కోటపాడు గ్రామానికి చెందిన దంపతులకు 13 ఏళ్ల కుమార్తె ఉంది. భార్యభర్తలిద్దరూ కూలి పనికి వెళ్లగా, వారి కుమార్తె శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉంది. పక్కింట్లో ఉంటున్న పెనుముచ్చి మంగరాజు (45) బాలిక వద్దకు వచ్చి నోరునొక్కి బలవంతంగా లైంగిక దాడి చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు ఆ బాలిక జరిగిన విషయాన్ని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

నిడదవోలు: పట్టణంలో శాంతినగర్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కొవ్వూరు మండలం పశివేదల గ్రామానికి చెందిన మెరిపో జాన్‌బాబు (54) భార్యతో విడిపోయి పట్టణంలోని శాంతినగర్‌లో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. ఇంటి లోపల నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ ఎస్సై జగన్‌మోహన్‌రావు తన సిబ్బందితో ఇంట్లోకి వెళ్లి చూసేసరికి కుర్చీలోనే మెరిపో జాన్‌బాబు మృతి చెందినట్లు గుర్తించారు. రెండు రోజుల క్రితమే చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ ఎస్సై జగన్‌మోహన్‌రావు అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మృతదేహం లభ్యం

నిడదవోలు: ఉండ్రాజవరం మండలం దమ్మెన్నులో నరసాపురం పెదకాలువలో గల్లంతైన గున్నం భార్గవీదుర్గ ప్రసన్న (26) మృతదేహం శనివారం లభ్యమైంది. తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన గున్నం భార్గవి దుర్గాప్రసన్నతో పాటు స్నేహితుడు రావుపల్లి సమీర్‌చక్రవర్తి, ఆళ్ల పవన్‌శ్రీకర్ తేజలు శుక్రవారం తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ కళాశాలకు సర్టిఫికెట్లు తీసుకోవడానికి వచ్చారు. గుడ్‌ఫ్రైడే సెలవు కావడంతో శనివారం రావాలని అక్కడ సిబ్బంది చెప్పడంతో తణుకు పట్టణానికి వచ్చి భోజనం చేశారు. తహసీల్దార్ పీఎస్‌డీ ప్రసాద్, ఉండ్రాజవరం ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టగా కాలువరేవు సమీపాన గున్నం భార్గవి దుర్గాప్రసన్న మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గాప్రసన్న మృతదేహం

'తిరుమల'లో సదస్సుకు అనూహ్య స్పందన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

రాజమహేంద్రవరం రూరల్: కాతేరులోని తిరుమల విద్యా సంస్థల ప్రాంగణంలో శనివారం జరిగిన అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన లభించిందని ఆ విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సుమారు 13 వేల మంది హాజరయ్యారని తెలిపారు. తిరుమలరావు మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ ప్రవేశ పరీక్షలకు జరిగే విద్యా బోధన, సాధనను వివరించారు. దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిబుల్ ఐటీ, బిట్స్‌పిలానీ వంటి సంస్థల్లో సీటు సాధించేందుకు విద్యార్థులు చేయాల్సిన కృషిని వివరించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో దేశ వ్యాప్తంగా జరిగే ఇంజినీరింగ్ (జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్) పరీక్షలలో 30 మంది పరీక్ష రాస్తే, కేవలం ఒక్కరికి మాత్రమే సీటు దొరుకుతుందన్నారు. అదే తిరుమలలో ప్రతి నలుగురిలో ఒకరికి సీటు లభిస్తుందన్నారు. మెడికల్‌లో దేశ వ్యాప్తంగా జరిగే నీట్ పరీక్షల ప్రకారం 25 మంది పరీక్ష రాస్తే, కేవలం ఒకరికి సీటు లభిస్తుందని, అదే తిరుమలలో ప్రతి ముగ్గురిలో ఒకరికి మెడికల్ సీటు వస్తుందన్నారు. తిరుమల విద్యా సంస్థల డైరెక్టర్ నున్న సరోజినిదేవి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి విద్యార్థుల్లో సేవాగుణం, పెద్దల పట్ల గౌరవం అలవాటు చెయ్యాలన్నారు. 2025లో ఐఐటీ మద్రాస్‌లో సీటు సాధించిన యార్లగడ్డ తనూజ, నీట్‌లో స్టేట్ ఫస్ట్, ఆలిండియా 19వ ర్యాంకర్, ఎయిమ్స్ న్యూఢిల్లీలో సీటు సాధించిన డి.రామ్‌కిరీటి తండ్రి డి.అరుణ్‌కుమార్ పాల్గొని తిరుమల విద్యా సంస్థలో వారికున్న అనుభవాలను సదస్సుకు వివరించారు. అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు, తిరుమల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 96669 09050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా** దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ కె. సుధీర్ కుమార్, తండ్రి : డి. భాస్కరరావు, ఎస్‌సి పేట, పెదగూడెం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534316. **వేరొక చిరునామా: శ్రీమతి కాటూరి శిరీష,** భర్త : శ్రీ కె. సుధీర్ కుమార్, తండ్రి : డి. భాస్కరరావు, డి.నెం.9-9/2డి, బిసి కాలనీ, కూకునూరు, తాళ్ళపూడి, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534341. **శ్రీ కాటూరి సుధీర్ కుమార్, ఎ.ఇ. ఎపిఇపిడిసిఎల్,** ఇ.నెం.11-4-3, శ్రీనివాసపురం, కొవ్వూరు-533016. **వేరొక చిరునామా: శ్రీ కాటూరి సుధీర్ కుమార్,** తండ్రి : శ్రీ జాన్ సుందర్ రావు, డి.నెం.9-9/2డి, బిసి కాలనీ, కూకునూరు, తాళ్ళపూడి, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534341. **డిమాండ్ నోటీసు తేది: 17-04-2023**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : రూ.55,75,744/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-03-2026 నాటికి **రూ.69,93,156.64/-** + **తేది.24.03.2026** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

వేగేశ్వరపురం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ నెం.2286/2016, తేది.11.08.2016 ప్రకారం శ్రీమతి కాటూరి శిరీష, భర్త : శ్రీ సుధీర్ కుమార్, తండ్రి : శ్రీ డి. భాస్కరరావు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: షెడ్యూలు ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం గ్రామ పంచాయితీ గ్రామం & మండలం, తమిళనాడు చిప్స్ ఫ్యాక్టరీ దగ్గర, సమీప డి.నెం.1-100, గోపాలపురం వద్ద ఆర్.ఎస్.నెం.459/1సి లోని 484 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు (లివింగ్ & పార్కింగ్), 1 & 2 అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు :** రాజా వీధి - 80 లింకులు, **పడమర :** లేన్ - 80 లింకులు, **ఉత్తరం:** కె.దమయంతి గారి స్థలం - 126 లింకులు, **దక్షిణం :** కె. నాగమణి గారి స్థలం - 126 లింకులు. **వాస్తవంగా హద్దులు : తూర్పు :** రాజా వీధి - 52'.8", **పడమర :** లేన్ - 52'.8", **ఉత్తరం:** కేతిరెడ్డి దమయంతి గారి స్థలం - 83'.1", **దక్షిణం :** కర్రి నాగమణి గారి స్థలం - 83'.1".

రిజర్వు ధర : రూ.75,40,000/- **ధరావత్తు : రూ.7,54,000/-** **బిడ్ పెంపుదల : రూ.25,000/-**

ఇ-వేలం తేదీ : 22-04-2026 **సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:06-04-2026 నుండి 21-04-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించబడినది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 23-03-2026, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ స్థానిక హుకుంపేట రామకృష్ణనగర్ నందు & బొమ్మూరు నేతాజీ నగర్‌నందు నిర్మించిన గ్రూపుహౌస్ నందు 2B/R ఫ్లాట్స్ అమ్మకం. ఫ్లాట్ నెలకు రూ.20 వేలు అద్దె వచ్చును. Conditions Apply ✆ : 90002 54511 [R-8122]

SITE FOR SALE

■ నడకుదురు నుంచి గురజానపల్లి వెళ్ళు దారిలో డిటిసిపి లేఔట్ నందు సర్వే నంబర్ 78/32లో 201 చదరపు గజములు స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 96038 47888 [R-1438]

PLOT FOR SALE

■ Adarsh Nagar, RJY East Railway Station Road, 30x60=200 Sqy N/W Corner, East & West Facing DTCP Bits for Sale ✆ : 91772 76989 [R-969]

■ కేవలం 6.5 లక్షలకే 25 సెంట్లు భూమి &100 ఎర్రచందనం మొక్కలు కలపి స్పాట్ రిజిస్ట్రేషన్ మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట ✆ 99894 33944 [B-2685]

■ రాజమండ్రి మల్లయ్య పేట, మెయిన్ రోడ్డుల